
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం 5
శ్రీ సత్యసాయి
గురువారం 15 మే 2025



# అనంతలో మరో క్లీన్ ఎనర్జీ పోర్టుఫోలియో

# సోలార్,మరియు పవన్ విద్యుత్

- అనంతలో భారీ పెట్టుబడులకు మంత్రి నారా లోకేష్ చొరవ
- నాటి కొరియా, కియా కంటే అధిక పెట్టుబడులు
- గ్లోబల్ గ్రీన్ ఎనర్జీ దిగ్గజం,
- 22000 కోట్లతో పునర్ ఉత్పాదక ఇంధన కాంప్లెక్స్
- సింగిల్ సైట్ రీ కాంప్లెక్స్
- అనంతలో భారీ పెట్టుబడులు పెట్టడానికి సిద్ధమైన కంపెనీలు
- 1800 మెగా వాట్స్ సౌర విద్యుత్, జి డబ్ల్యు పవన విద్యుత్



కూడేరు మే 14 (అనంత ప్రభ)

భారతదేశంలోనే అతిపెద్ద సింగిల్-సైట్ రీ కాంప్లెక్స్ మొత్తం పెట్టుబడి: ₹22,000 కోట్లు 1800 మెగా వాట్ సౌర విద్యుత్ ం 1 (జి డబ్ల్యు) పవన విద్యుత్! 2000 (ఎండబ్ల్యూహెచ్) భారీ బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్ బేస్ మొదటి దశలోనే 587 మెగావాట్ సౌర, 250 మెగా వాట్ పవన విద్యుత్ ం 415 మెగావాట్ బేస్ స్వచ్ఛమైన విద్యుత్ తరలించడానికి 100 కి.మీ. ఈవీహెచ్ ట్రాన్స్‌మిషన్ లైన్!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ (ఐ సి ఈ) పాలసీకి ఇది తొలి భారీ విజయం. వేగవంతమైన అనుమతులు, ప్రత్యేక ప్రోత్సాహకాలతో పెట్టుబడిదారులకు రెడ్ కార్పెట్ సిద్ధమైంది. మన రాష్ట్రం గతంలో 777 మెగా వాట్ల సామర్థ్యంతో ఏపీ లో అగ్రగామిగా ఉన్న రి న్యూ తిరిగి రావడం, ముఖ్యమంత్రి స్థిర విధానాలు, దూరదృష్టి మీద ఉన్న నమ్మకాన్ని చాటుతోంది.2029 నాటికి 72 జి డబ్ల్యు గ్రీన్ ఎనర్జీ లక్ష్యం!

ఇప్పటికే టాటా పవర్ (₹49,000 కోట్లు), ఎన్ టి పి సి గ్రీన్ (₹2.08 లక్షల కోట్లు), వేదాంత సెరెంటికా (₹50,000 కోట్లు), బ్రూక్‌ఫీల్డ్ (₹50,000 కోట్లు), సాయిల్ (₹6,000 కోట్లు) వంటి దిగ్గజాల నుండి భారీ పెట్టుబడులు భారతదేశంలోనే అత్యంత ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా ఏపీ వేగంగా ముందుకు అడుగులు వేస్తుంది.ఈ ప్రాజెక్ట్ కేవలం విద్యుత్ ఉత్పత్తిని పెంచడమే కాదు, స్థిరమైన అభివృద్ధి, ఆర్థిక వృద్ధి మరియు వినూత్న పాలనకు ఆంధ్రప్రదేశ్ నిదర్శనంగా నిలుస్తుంది. రీ న్యూ ఛైర్మన్ సుమంత్ సిన్హా చెప్పినట్లుగా, ఆంధ్రప్రదేశ్ యొక్క ప్రగతిశీల విధానాలు భారీ పెట్టుబడులకు ఊతమిస్తున్నాయి. దాంతో అనంతపురం మరోసారి అదృష్టాన్ని వరిస్తోంది. గ్రీన్ ఎనర్జీ రంగంలో ఆంధ్రప్రదేశ్ ముందుకు దూసుకుపోతోంది

## స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం




పుట్టపర్తి, మే 14 (అనంత ప్రభ)

స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర మొబైల్ యాప్ పై జిల్లాలోని అన్ని శాఖల హెచ్ ఓ డి లు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోనే పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో ఈనెల 17వ తేదీ మూడో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాల ముందస్తు ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో డిపిఓ సమత, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మూడవ శనివారం స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా బీట్ ద హీట్ ,వేసవి వడగాలులు బారిన పడకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలు ప్రజలందరికీ వివరించాలన్నారు.ఆ రోజున గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో స్వయం సహాయక సంఘాల మహిళలు, ఉపాధి హామీ శ్రామికులు, గ్రామపంచాయతీల పారిశుధ్య కార్మికులు తదితరులతో సమావేశం నిర్వహించి వారికి వేసవి వడగాలులు దృష్ట్యా తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు వివరించాలన్నారు. వారు చేయవలసిన పనులు చేయకూడని పనులు ఏమిటో స్పష్టంగా తెలియజేయాలన్నారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను కూడా సిద్ధం చేసి ఆ రోజున ప్రజలందరికీ పంపిణీ చేయాలన్నారు.

పిల్లలు వయోవృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 5 పడకలను ప్రత్యేకించి వడగాలుల బాధితులకోసంకేటాయించాలన్నారు. . అన్ని గ్రామాలు,పట్టణాల్లోనూ ముఖ్యమైన ప్రదేశాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## తొలి సంతకానికే వన్నె తెచ్చిన వైఎస్ఆర్.

## వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి

అనంతపురం, మే 14 (అనంత ప్రభ)

తొలి సంతకానికే వన్నె తెచ్చిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి మాత్రమే దక్కిందని వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి కొనియాడారు.ముఖ్యమంత్రిగా దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి బాధ్యతలు చేపట్టి రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తూ చేసిన తొలి సంతకానికి 21ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా వైసీపీ కార్యాలయంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి నివాళులర్పించి కేక్ కటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలమూరు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉచిత విద్యుత్ పథకం ద్వారా వ్యవసాయం దండగ అన్న వారి నోళ్లు మూయించి వ్యవసాయం పండగ అని నిరూపించారన్నారు.దివంగత డా:వైఎస్ రాజశేఖరరెడ్డి ఎన్నికల్లో రైతులకు హామీ ఇచ్చిన విధంగానే ముఖ్యమంత్రి గా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే రైతుల ఉచిత విద్యుత్ ఫైల్ పై తొలి సంతకం చేయడంతో పాటు అధికారం ఉన్నంతకాలం అందించారన్నారు.1995 నుంచి2004 వరకు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు వ్యతిరేక విధానాలను అవలంబించి వారిని తీవ్ర మనోవేదనకు గురిచేసారన్నారు. విద్యుత్ బిల్లులు చెలించ లేదని ఉమ్మడి రాష్ట్రంలో 14156 మంది రైతులపై కేసులు పెట్టి వారిని జైలల్లో నిర్బంధించారని ఆ అవమానాలను భరించలేని 126 మంది రైతులు బలవన్మరణాలకు పాలపడ్డారని ఆవేదన వ్యక్తం చేసారు.సుదీర్ఘ పాదయాత్ర లో దివంగత నేత డా:వైఎస్ రాజశేఖరరెడ్డి రైతుల ఆత్మహత్యలు, కష్టాలు చూసి అధికారంలోకి వస్తే వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చారన్నారు.ఇచ్చిన మాట మేరకు అధికారం చేపట్టిన మొదటిరోజే ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రూ.1295 కోట్ల రైతుల బకాయిపడ్డ విద్యుత్ బిల్లులన్ని మాఫి చేస్తూ రైతుల ఉచిత విద్యుత్ ఫైల్ పై తొలి సంతకం చేశారని ఆయన గుర్తు చేశారు.నాడు మహానేత తొలిసంతకంతో ఉమ్మడి అనంతపురం జిల్లా లోని రైతులకు సంభవించి రూ.71 కోట్ల కరెంట్ బిల్లులు మాఫీ కావడమేకాకుండా ఆనాటి చంద్రబాబు హయాంలో రైతులపై పెట్టిన కేసులన్ని ఎత్తివేసి రైతాంగంలో సంతోషం నింపారని కొనియాడారు.ఉచిత విద్యుత్ అంటే కరెంట్ తీగలపై బట్టలు అరేసుకోవడమే అంటూ హేళన చేసిన చంద్రబాబు టిడిపి నేతలకు మహనేత కనువిప్పు



కలిగించారన్నారు.అదే విధంగా 2014 ఎన్నికల్లో రైతుల అన్ని రకాల రుణాలను రూ.87 వేల కోట్ల రుణమాఫీ ఫైల్ పై తొలి సంతకం అని చెప్పి రైతుల రుణమాఫీ చేయ కుండా మోసం చేసిన విధానం, 2024 ఎన్నికల్లో మరోసారి తొలి సంతకం అంటు డీఎస్సీ అభ్యర్థులతో చెలగాటం ఆడుతున్న చంద్రబాబు నాయుడు తీరును ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సైతం తండ్రి రాజశేఖర్ రెడ్డి లాగా తొలి సంతకం ద్వారా అవ్వ తాత ల ఫించన్లు రూ.2000నుంచి ఏడాదికి 250రూ-పాయిలచొప్పున 4 దపాల్లో రూ.3000 వరకు పెంచుకుంటూ పోతానని చెప్పి చెప్పిన విధంగానే 2019లో ముఖ్యమంత్రి గా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే అవ్వ తాతల పించన్లు పెంపు ఫైల్ తొలి సంతకం చేసి అమలు చేయడం ద్వారా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సైతం తొలి సంతకానికి విలువ పెంచారన్నారు.కూటమి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలకు చరమగీతం పలికి రానున్న రోజుల్లో మరోమారు రాజన్న రాజ్యం రావాలని ప్రజలంతా కోరుకొంటున్నారని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో వైసీపీ నాయకులు గౌస్ బేగ్ పేన్నోబిలేసు సైపుల్లా బేగ్,కొర్రపాడు హుస్సేన్ పీరా. చంద్రశేఖర్ యాదవ్. వెంకటకృష్ణ. మల్లెల వేణుగోపాల్. దేవాంగం రామయ్య. అనిల్ కుమార్ గౌడ్.పురుషోత్తం రెడ్డి.ఆంజనేయులు. సాకాం నారాయణరెడ్డి. వెన్నపూస రామచంద్రారెడ్డి. సాదిక్. రియాజ్.జావీద్.నూర్.మంజునాథ్ రెడ్డి. అశోక్ కుమార్.నారాయణ రెడ్డి.రామమూర్తి తదితరులు పాల్గొన్నారు

## సజావుగా పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించాలి

పుట్టపర్తి, మే 14 (అనంత ప్రభ)

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను లను సజావుగా నిర్వహించాలని డిఆర్ఓ విజయ సారథి పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో విద్యాశాఖ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఈవో కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూమే నెల 19వ తేదీ నుండి 24 తేదీ వరకు జరగబోవు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో , పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి పొరపాటులకు తావివ్వకుండా జాగ్రత్తగా మీకు కేటాయించిన విధులు సక్రంగా నిర్వర్తించాలని తెలిపారు.మే 2025 (పదవ తరగతి సప్లమె0టరి పరీక్షల కు 34 సెంటర్స్ లో విద్యార్థులు - 6269) ం (%ూూూూ% -07 సెంటర్స్ లో పదవ తరగతి విద్యార్థులు- 391 మరియు ఇంటర్ %ూూూూ% -04 సెంటర్స్ లో విద్యార్థులు- 787) సెంటర్ మొత్తం విద్యార్థులు 7056 మంది విద్యార్థులు పరీక్షలు రాయునన్నారు. పరీక్షలు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12 .45 నిమిషాల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారువిద్యార్థులకు త్రాగునీటి, ఫస్ట్ ఎయిడ్ సెంటర్, పరీక్షల సమయంలో ఎ విద్యార్థి



కూడా సెల్ ఫోన్లు తీసుకొని రాకూడదు, పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి జిరాక్స్ షాపులు అనుమతించబడవు, పటిష్టమైన బందోబస్తు ద్వారా పరీక్షలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు, పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ ఉండే విధంగా విద్యుత్ శాఖ అధికారులు కృషి చేయాలని తెలిపారు. సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులు ఫ్లైయింగ్ స్క్వాడ్ సభ్యులు నియమించడం జరి

## ధర్మవరం పట్టణంలో శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ ప్రారంభోత్సవం

ధర్మవరం, మే 14 (అనంత ప్రభ)

ధర్మవరం పట్టణంలోని కేశవ నగర్‌లో భక్తిశ్రద్ధలతో, విశేష-మైన భౌతిక నిర్మాణ శైలి తో ప్రతిష్టాత్మకంగా నిర్మించబడిన శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవాలయం బుధవారం ఘనంగా ప్రారంభించబడింది. అనేకమంది భక్తులు మరియు స్థానిక ప్రజలు ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొని స్వామివారి దివ్య దర్శనాన్ని పొందారు. ఆలయ కమిటీ వారి ఆహ్వాన మేరకు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై, అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేదపండితుల ఆధ్వర్యంలో హోమాలు, అభిషేకాలు, అర్చనలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, ఈ దేవాలయం ధర్మవరం వాసులకు ఆధ్యాత్మికశాంతి, సామూహిక ఐక్యతకు కేంద్రబిందువుగా నిలవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షి-స్తున్నాను. ఇటువంటి పవిత్ర ఆలయ నిర్మాణానికి శ్రమించిన అందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను



అని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పురోహితులు, మంత్రి కార్యాలయ సిబ్బంది, , స్థానిక నాయకులు, ప్రజలు, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, బిల్లే శ్రీనివాసులు, జూటూర్ వెంకటేష్, పోతుకుంట రాజు, తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## కూడేరులో ఘనంగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పుట్టినరోజు వేడుకలు








కూడేరు, మే 14 (అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, కూడేరు మండల కేంద్రం నందు ఆర్థిక శాఖ మంత్రి పుట్టినరోజు సందర్భంగా తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున కేకును కట్ చేసి ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమానికి అతిథులుగా ముఖ్య నాయకులు మరియు కూడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు,మాజీ ఎంపీపీ బ్రహ్మయ్య, మండల కన్వీనర్ మురళి కూడేరు సర్పంచ్ లలితమ్మ, అరవకూరు మాజీ సర్పంచ్ కురుగుంట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ జన్మదిన పురస్కరించుకుని మండల కేంద్రం జడ్పిహెచ్ఎస్ స్కూల్ నందు మరియు కలగళ్ల రోడ్డు జాతీయ రహదారి ప్రక్కన తెలుగుదేశం పార్టీ జండా కట్ట దగ్గర కేక్ కట్ చేసి, జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు కార్యకర్తలకు నాయకులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ ఉరవకొండ నియోజకవర్గం ప్రజల నాయకులు కార్యకర్తలు యొక్క గుండెల్లో పదిలమైన స్థానాన్ని సంపాదించుకున్నా నాయకుడు ఆర్థిక శాఖామంత్రి పయ్యావుల కేశవ్ అని కూడేరు మండలంలో ప్రజలు కార్యకర్తలు గుండెల్లో తనదైన ముద్ర వే-సుకున్న మంత్రి యొక్క జన్మదిన వేడుకలు కూడేరు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం శుభ పరిణామం అని వారు అన్నారు.ఈ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మండల తెదేప నాయకులు కార్యకర్తలకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కూడేరు గ్రామం మండల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వేపచెర్ల మాజీ సర్పంచ్ బిల్లే యల్లప్ప మృతి



ఆత్మకూరు, మే 14 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల పరిధిలోని వేపచెర్ల గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బిల్లే యల్లప్ప దీర్ఘకాలంగా ఆనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రోజున ఉదయం 11:30 గం.. తుదిశ్వాస విడిచారు.


## చోళసముద్రంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పుట్టినరోజు ఘనంగా నిర్వహించిన సర్పంచ్ వడ్డే రమాదేవి



కూడేరు, మే 14 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని చోళ సముద్రం గ్రామంలో సర్పంచ్ వడ్డే రమాదేవి ఆధ్వర్యంలో బుధవారం రోజున రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంత్రి పుట్టినరోజు సందర్భంగా పెద్ద ఎత్తున కేకును కట్ చేసి స్థానికులకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్డే రమాదేవి భర్త రాజప్ప , మహిళలు , యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చాబాల రాజశేఖర్ రెడ్డి కుమార్తె వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి

ఉరవకొండ, మే 14( అనంత ప్రభ)
ఉరవకొండ నియోజకవర్గం ఉరవకొండ మండలం ఆమిద్యాల గ్రామ వాస్తవ్యులైన చాబాలా రాజశేఖర్ రెడ్డి కుమార్తె కమల వివాహం బుధవారం రోజున ఉరవకొండ మండల కేంద్రంలోని బళ్ళారి రోడ్డు సత్యం ఫంక్షన్ హాల్ నందు వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు ఉరవకొండ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకకు ఉరవకొండ రూరల్ మండల



ప్రెసిడెంట్ రాయింపల్లి ఎర్రి స్వామి రెడ్డి, వజ్రకరూరు ఎస్టీ సెల్ గోవింద్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖలో 9 రకాల పాఠశాలలు

అనంతపురం, మే 14 (అనంత ప్రభ)
విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పాఠశాలల పునర్విభజన, క్రమబద్ధీకరణకు మంగళవారం జీఓలు విడుదల చేసింది. ఉమ్మడి జిల్లాకు సంబంధించిన జాబితాలను అనంతపురం శారదా నగరపాలక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రంలో రెడీ చేస్తున్నారు. గతంలో 117 జీఓను అనుసరిస్తూ ప్రాథమిక పాఠశాలల్లోని 3,4.5 తరగతులను సమీప ఉన్నత పాఠశాలల్లో విలీనం చేశారు. 1,2 తరగతులను ఫౌండేషన్ స్కూళ్లుగా మార్చారు. కూటమి ప్రభుత్వంలో 117 జీఓ రద్దు తర్వాత చాలా వరకు ఫౌండేషన్ స్కూళ్లను అలానే ఉంచారు. 3,4,5 తరగతులను సమీపంలోని మరో ప్రాథమిక పాఠశాలల్లోకి విలీనం చేశారు.
శాటిలైట్ ఫౌండేషన్ స్కూళ్లు (పీపీ%-%1,పీపీ%-%2), ఫౌండేషన్ స్కూళ్లు (పీపీ%-%1, పీపీ%-2, 1-



%2 తరగతులు), బేసిక్ ప్రైమరీ పాఠశాలలు (పీపీ%-%1, పీపీ%-2,1-%5 తరగతులు), మోడల్ ప్రైమరీ పాఠశాలలు (పీపీ%-%1, పీపీ%-2, 1-%8 తరగతులు), ఉన్నత పాఠశాలలు (6%-%10 తరగతులు), ఉన్నత పాఠశాలలు (1%-%10 తరగతులు), హైస్కూల్ ప్లస్ (6%-%12 తరగతులు), హైస్కూల్ ప్లస్ (1%-%12 తరగతులు).

## అరవకూరు లో మంత్రి పయ్యావుల కేశవ్ జన్మదిన వేడుకలు




కూడేరు, మే 14 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని అరవకూరు గ్రామంలో బుధవారం రోజున రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భూ రీ సర్వేలో రైతులకు నోటీసులు అందజేసిన రీ సర్వే అధికారులు




కూడేరు, మే 14 (అనంత ప్రభ)
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ సర్వే కార్యక్రమాన్ని ఇటీవల కొర్రకోడులో ప్రారంభించారు. భూ రీ సర్వే కార్యక్రమంలో భాగంగా రీ సర్వే అధికారులు స్థానిక రైతులకు నోటీసును అందజేసి గ్రౌండ్ ట్రూతింగ్ కార్యక్రమంలో రైతుల భూములను కొలవడం జరిగింది. తదుపరి సంబంధిత రైతులకు గ్రౌండ్ వాలిడేషన్ బ్లాక్ 13,6 లోని వివరాలను రైతుల తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసీల్దారు ప్రసాద్, గ్రామ సర్వేర్లు తో పాటు రైతులు పాల్గొన్నారు.







## డయాబెటిస్ రోగుల కోసమే ఈ తియ్యని పాయసం రెసిఎ



డయాబెటిస్ రోగులు టేస్టీ పాయసాలకు దూరంగా ఉండాల్సిందేనా? జీవితాంతం నోరు కట్టేసుకోవాల్సిందేనా? అవసరం లేదు. ఇలా తీయడి పాయసాలు తయారుచేసుకుని తినవచ్చు. వీటిని తినడం వల్ల స్వీట్ తిన్న ఫీలింగ్ కలుగుతుంది. స్వీట్ క్రేవింగ్స్ కూడా తీరుతాయి. వీటిని తయారుచేయడం చాలా సులువు. పైగా ఇందులో చక్కెర, బెల్లం వంటివి వినియోగించము. కాబట్టి ఆరోగ్యం కూడా.

కావాల్సిన పదార్థాలు
పాలు - రెండు కప్పులు
కుంకుమ పువ్వు - అయిదు రేకులు
ఆర్టిఫిషియల్ చక్కెర గుళికలు - మూడు టీస్పూన్లు
బియ్యం - పావు కప్పు
పిస్తాలు - నాలుగు
యాలకుల పొడి - అర స్పూను

తయారీ ఇలా
1. పాలు ముందుగా మరిగించి పక్కన పెట్టుకోవాలి.
2. బియ్యాన్ని ముందుగానే మూడు గంటల పాలూ నానబెట్టాలి. వాటిని నీళ్లు వడకట్టి మెత్తగా రుబ్బుకోవాలి.
3. చిన్న గిన్నెలో పాలు వేసి, కుంకుమ పూలను నానబెట్టాలి.
4. పిస్తా పప్పును తరగి పక్కన పెట్టుకోవాలి.
5. మరిగించిన పాలను గిన్నెలో వేసి స్టవ్ మీద పెట్టుకోవాలి.
6. చిన్న మంటపై ఉడికించాలి. అందులో బియ్యం పేస్టును వేసి గరిటెతో తిప్పుతూ ఉండాలి.
7. అందులో పచ్చి యాలకుల పొడి కూడా వేసి కలపాలి.
8. ఆర్టిఫిషియల్ చక్కెర గుళికలను మెత్తటి పేస్టులా చేసి వాటిని వేసి కలపాలి. చిక్కని పాయసంలా అయ్యాక స్టవ్ కట్టేయాలి.
9. పిస్తా పప్పును సన్నగా తరిగి పైన చల్లుకోవాలి. టేస్టీ పాయసం రెడీ అయినట్టే.

## వేసవిలో ఇన్ఫ్లమేషన్ తగ్గించే మూలికలు ఇవే..!

వేసవి కాలం ఇన్‌ఫ్లమేషన్ సీజన్. ఈ సీజన్‌లో ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయి.. ఇవి శరీర రోగనిరోధక వ్యవస్థను బలహీనపరుస్తాయి. ఇది ఇన్‌ఫ్లమేటరీ రెస్పాన్స్‌కు అవకాశం ఎక్కువగా కల్పిస్తుంది. మన శరీరంలో వాపు, మంట కారణంగా కడుపులో సమస్యలు, అలర్జీలు, తలనొప్పి, కీళ్ల నొప్పులు, చర్మంపై దద్దుర్లు వంటి అనేక సమస్యలకు దారి తీస్తుంది. మన శరీరంలోని ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలను తగ్గించడానికి.. అనేక శక్తివంతమైన మూలికలు, సుగంధ ద్రవ్యాలు సహాయపడతాయి. ఇవి శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌తో పోరాడటంతో పాటు, రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఈ వేసవిలో మీ ఆరోగ్యానికి మేలు చేసే మూలికలు, సుగంధ ద్రవ్యాలు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

పసుపు..

పసుపులో ఔషధ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఆయుర్వేదంలో అనేక వ్యాధుల చికిత్సలో పసుపును వినియోగిస్తారు. కర్కుమిన్ ఒక శక్తివంతమైన యాంటీఇన్ఫ్లమేటరీ ఏజెంట్‌గా పనిచేస్తుంది. పసుపు కీళ్లనొప్పులు, డయాబెటిస్, క్యాన్సర్ వంటి సమస్యల్లో వాపును తగ్గించడానికి ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది, జీర్ణవ్యవస్థను శాంతపరచడానికి సహాయపడుతుంది. మీరూ తీసుకునే ఆహారం, పానీయాలలో పసుపు తీసుకుంటే మీ ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.

అల్లం..
అల్లం అద్భుతమైన హెర్బ్. అల్లంలో జింజెరోల్స్, షోగోల్స్‌లో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇవి శరీరంలో నొప్పి, వాపు, మంటను తగ్గించడానికి సహాయపడతాయి. అల్లంలోని ఔషధ గుణాలు.. రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తాయి, పొట్టకు ఉపశమనం కలిగిస్తుంది. వేసవికాలంలో మీ ఆహారంలో మసాలాగా అల్లాన్ని తీసుకుంటే మంచిది. అల్లం టీ తాగినా మంచిదే.

దాల్చిన చెక్క..
దాల్చిన చెక్కలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు మెండుగా ఉంటాయి. ఇవి శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడతాయి. రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుతాయి, రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. దీనిని ఓట్ మీల్, స్మూతీస్, వంటల్లో మసాలాగా దాల్చిన చెక్కను తీసుకోండి.

ఈ మూలికలతో.. శరీరంలో మంట, వాపు తగ్గుతాయి..!
వెల్లుల్లి..
వెల్లుల్లిలో శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. వెల్లుల్లి మీ డైట్‌లో చేర్చుకుంటే శరీరంలో ఇన్ఫ్లమేషన్ తగ్గిస్తుంది, రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. వెల్లుల్లిలో అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇన్ఫ్లమేషన్ వల్ల కలిగే ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. దీనిని వంటల్లో వేసుకుని తీసుకోవచ్చు, పచ్చిగా తిన్నా మంచిదే.

రోజ్మేరీ..
రోజ్మేరీని మెడిటరేనియన్ వంటకాలలో ఎక్కువగా వాడుతూ ఉంటారు. రోజ్మేరీలో రోస్మరినిక్ యాసిడ్ ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ సమ్మేళనం. ఇది శరీరంలో మంటను తగ్గించడానికి సహాయపడుతుంది. రోగనిరోధక శక్తిని మెరుగుపరచి, జీర్ణక్రియను ప్రోత్సహిస్తోంది.

తులసి
తులసిలో ఇటాలియన్ వంటకాల్లో ఎక్కువగా వాడుతూ ఉంటారు. ఇందులో యూజీనాల్ అనే సమ్మేళనం ఉంటుంది, దీనికి యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు మెండుగా ఉంటాయి. తులసి జీర్ణక్రియను మెరుగుపరచడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి తోడ్పడుతుంది. . దీనిని సలాడ్‌లలో మసాలాగా, పాస్తాలో వేసుకుని తినొచ్చు. ఉదయం పూట నాలుగు ఆకులు తిన్నా మంచిదే.



## నోటి పూతతో బాధపడుతున్నారా..? ఈ టిప్స్ ఫాలో అయితే త్వరగా తగ్గుతాయ్..!



ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. శరీరంలో వేడి ఎక్కువ అవ్వడం, అధిక ఒత్తిడికి గురవడం, డీహైడ్రేషన్, నిద్రలేమి, విటమిన్ బి12, సి లోపం, వైరల్, బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ల కారణంగా నోటి ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంది. నోటి పూత నోటి లోపల, చిగుళ్ల అడుగుభాగం, బుగ్గలు, పెదవులు, నాలకపై కూడా వస్తూ ఉంటుంది. నోటు పూత ప్రాణాంతకం కానప్పటికీ.. వీటి కారణంగా తీవ్రమైన నొప్పి ఉంటుంది. నోటి పూత ఉంటే..కనీసం లిక్విడ్ ఫుడ్ తీసుకోవడానికీ కష్టంగా ఉంటుంది. కొన్ని ఇంటి చిట్కాలతో నోటి పూతను సులభంగా తగ్గించుకోవచ్చు. అవేంటో తెలుసుకోవాలంటే.. ఈ స్టోరీ చదివేయండి.

తేనె..
నోటి ఆల్సర్లను తగ్గించడానికి తేనె ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. నోటి పూత ఉన్నచోట తేనె పొడిబారిన చర్మానికి ఉపశమనాన్ని కలిగిస్తాయి. తేనెలో చిటికెడు పసుపు కలిపి అప్లై చేస్తే.. మీకు మరింత త్వరగా రిజల్ట్స్ వస్తాయి.

కలబంద..

మన చర్మానికి కలబంద వల్ల కలిగే అనేక ప్రయోజనాల గురించి మనందరికీ తెలుసు. నోటి పూతను తగ్గించడానికి కలబంద సమర్థవంతంగా పని చేస్తుంది. మీరు నోటి పూతతో బాధపడుతుంటే.. తాజా కలబంద గుజ్జును వాటిపై అప్లై చేయండి. కలబందలోని యాంటీసెప్టిక్ గుణాలు.. నోటి అల్సర్ల నుంచి త్వరగా ఉపశమనం ఇస్తాయి.

గసగసాలు..
శరీరంలో వేడి పెరిగినా.. నోటి అల్సర్లు వస్తాయి. మన బాడీలో వేడిని తగ్గించడంలో గసగసాలు సహాయపడతాయి. ఒక టేబుల్ స్పూన్ పొడిచేసిన గసగసాలకు, అంతే పరిమాణంలో పంచదారను జతచేసి, సమస్య తగ్గే వరకు రోజూ రెండు లేదా మూడు సార్లు తీసుకుంటే త్వరగా తగ్గుతాయి.

నెయ్యి..
నెయ్యి వాపును తగ్గిస్తుంది, నోటి అల్సర్లతో బాధపడేవారికి.. నెయ్యి గొప్ప ఔషధంలా పనిచేస్తుంది. మీ వేలితో కొద్దిగా స్వచ్ఛమైన నెయ్యి తీసుకొని అల్సర్‌లపై రాయండి. కొద్దిసేపు అలాగే ఉంచి, ఆ తర్వాత సాధారణ నీటితో మీ నోటిని శుభ్రం చేసుకోండి. రోజుకు ఒక్కసారైనా ఇలా చేస్తే.. మీ త్వరితగతిన ఉపశమనం లభిస్తుంది.
నమలడం వల్ల ఈ సమస్య దూరం అవుతుంది.